అన్నవరం దేవేందర్

# బొడ్డుమల్లె చెట్టు



కవిత్వం

# బొడ్డుమల్లె చెట్టు

కవిత్వం :

అన్నవరం దేవేందర్

బొమ్మలు :

అన్నవరం శ్రీనివాస్

తెలంగాణ రచయితల వేదిక

ప్రచురణ

# BODDU MALLE CHETTU

POETRY (OCTOBER 2005-MAY 2008)

By ANNAVARAM DEVENDER ©

First edition : JUNE 2008

Cover Painting and inside Illustraitions :
by ANNAVARAM SRINIVAS
Cell : 94415 59068

**Copies availbale at :**

Poet,
9-5-148, Sapthagiri Colony,
Karimnagar-505 001.
A.P., INDIA.

email:annavaramdevender@yahoo.com

mobile : 94407 63479

*Publication*

Telangana Rachayithala Vedika
6-5-101, Vidyanagar, Sircilla, Dist. Karimnagar-505 301.

Dtp at : Kasturi graphics, Karimnagar.

Printing at : Karshak Printers, Hyderabad.

**Rs. 75/-**

**$. 5**

# "ముత్యాల పలుకుల... ముచ్చట్ల కైత"

కళ్ళల్లో జెకమొక మెరుపులు, ప్రకృతిలో విస్తరించిన పత్రహరితాలు, పోరాట పరిమళాలు గుప్పుమనడాలు, పురివిప్పిన రేశాలు, విల్లమ్ముల పొదల అసోయ్ దూలా ఆటలు, పైస మొలకలు, పుస్తక వికసన పురివిప్పడాలు, పలుగురాళ్ళు పదహారు పచ్చలైన వయస్సులు, తెల్లదొంగలు, మనిషి నిలువునా ఇచ్చుకపోవడాలు, బొగ్గు పెల్లలో పుట్టిన విద్యుత్‌రేఖలు... ఇవన్నీ ఒక్కసారి చదవాలని వుందా? పదండి! అన్నవరం దేవేందర్ 'బొడ్డుమల్లె చెట్టు' దగ్గరికి వెళదాం. బాబులూ! "బాబిలోనియా బంతిపూల దండల" గురించి కూడా చూడాలని వున్నదా? నడువుంర్డి". "బాగ్దాద్ పులి"ని బాజాప్తా చూసివద్దాం. "ధూళికట్టలో దొరికిన నాగమిలిచిందలు / అమరావతికి ఎట్లా ఎల్లిపోయినయి?" అంటూ "పెద్దర్వాజ"ల నిలబడి కలెవడి అటాక్ చేసినట్లు హఠాత్‌గా ప్రశ్నిస్తున్న ఈ కవి గొంతుతో కాసేపు మన గొంతునూ కలుపుదాం.

తెలుగు సాహిత్యంలో పాల్కురికి సోమన నుండి, నేటివరకూ కొనసాగుతున్న తెలంగాణా సాహితీ వారసత్వ సంపదకు, సంప్రదాయానికి అన్నవరం అర్హుడో, కాదో తేల్చుకొందాం. శిష్ట సాహిత్యానికి ఏ మాత్రం తీసిపోని జానపదుల జానుతెనుగు సాహిత్యపు లక్షణాలు ఈ కవిలో ఉన్నాయో లేదో క్షణంలో పరీక్షించుకుందాం. బొల్లిగట్టయ్యలూ, బోయిని పోషయ్యలూ, తల్లి ఎల్లవ్వ జడలూ, పసులగాసే చెప్పుల్లేని అనాచ్ఛాదిత పాదాలూ... అన్నీ చూసి వద్దాం. నడువుంర్డి... నడువుంర్డి.

అన్నవరం దేవేందర్ "నేలపాలు" ఒక అద్భుత కవిత. నేల అనగానే ఉన్నపళంగా మనందరికీ త్యాగాది ఉదాత్తగుణాలు గుర్తుకొస్తాయి. ఆ గుణాలు పైగా పాటరూపంలో వుండడం మరింత అద్భుతం. ఈ కవిత ప్రారంభమే "నేలనేలంతా పరిఢవిల్లుతున్న కాలం" ఏమిటి అంటూ చదువరుల్లో ఎనలేని ఉత్కంఠకు తెర లేపుతుంది. మనకు ఉబ్బు ఎంతకూ ఆగనే ఆగది. పోనీ....క్లూ ఎక్కడైనా దొరుకుతుందా అని రెండో పంక్తికి వస్తాం. "పెయ్యి పులకరించే మట్టిస్పర్శ". అప్పటికీ మన ఉత్కంఠ మరింత ఉద్దీప్తం అవడమే తప్ప జవాబు దొరకదు. ఆ తర్వాతి లైన్‌లో తెలంగాణం అంటూ హాయిగా గొప్పగా సమాధానం చెబుతాడు దేవేందర్. అంతేకాదు వెంటనే "మహా తెలంగాణం" అంటాడు. రెండక్షరాల 'మహా' పదం ఈ కవికి తాను పుట్టి పెరిగిన మాతృభూమి మీద మమకారానికి నిదర్శనం. మళ్ళీ రెండు పాదాలు వేస్తాడు. నిజానికి ఈ పాదాలు లేనట్లైతే ప్రారంభానికి తూగూ, లయా ఉండేవి కావు. ఇట్లా రాయడం శిల్పరహస్యం తెలిసిన అన్నవరం దేవేందర్‌కు బాగా తెలుసు. ఈ వస్తుశిల్పాల్ని జమిలిగా దౌడు తీయించగల్గిన జోడు గుర్రాల స్వారీ అందరికీ సాధ్యం

కాదు. ఈ "పోయం" అంతా అస్తిత్వవాదంతో నిలువునా వూగిపోతుంది. ఒకే టెంపోలో కొనసాగుతుంది. "కల+కళ+కలవరింత అన్నీ తెలంగాణమే ఈ కవికి. అది పదపదం నుండి రాలిపడ్డ స్వరం. సందర్భోచితంగా తెలంగాణ వీరోచిత పోరాటం దగ్గర్నుంచి ఇప్పటి వరకూ ఎక్కడా కవిత్వపు పోగు తెగకుండా కవి తన పేగు తెంపుకొంటూ తెలం"గానం" విన్పించడం.

ఈ పుస్తకంలో టైటిల్‌పోయం ఒక గొప్ప కవిత. ప్రారంభమే ఒక అనన్యసామాన్యమైన ఎత్తుగడ. ఉదా॥ ఊరేగింపులకు పలకరింపు బొడ్డుమల్లె చెట్టు అంటాడు. తెలంగాణలో ఊరు అంటేనే ఊరేగింపులూ, ఉద్యమాలూ. అందువల్లే తదనంతర పాదంలో "ఉద్యమాలకు నీడ" అంటూ అందుకుంటాడు. మళ్ళీ ఒక్కఊరి ప్రస్తావనేకాక బొడ్డుమల్లె చెట్టుని "నాలుగూర్ల కలయిక" అంటూ సాంఘికీకరణం చేస్తాడు. హుస్నాబాద్‌లో అనాతం ఈ చెట్టు గాలికి కూలిపోయినప్పుడు అన్నవరం దేవేందర్ అమాంతం కుప్పకూలిపోతాడు. లోగడ కరీంనగర్ "మంకమ్మతోట లేబర్ అడ్డా"తో ఐడెంటిఫై అయిన ఈ కవీందర్ ఇప్పుడు వాళ్ళ వూరి "బొడ్డుమల్లె చెట్టు"తో తాదాత్మ్యం చెందుతాడు. ఇదీ అతనికి ఊరి మీది నెనరు. స్వస్థానవేషభాషల పట్ల ప్రాణం.

అన్నవరం దేవేందర్ కవిత్వంలో కొత్తమాటలు కనిపిస్తాయి. వినూత్నమైన ఉక్తివైచిత్రులూ, విలక్షణమైన అభివ్యక్తులూ బొచ్చెడు అగుపిస్తాయి. "దేహం నిండా అహం / చిదిమితేనే రాలి పడేట్లుండుడు" అన్నవి విలక్షణమైన పంక్తులు. ఆ అమ్మాయిని చిదిమి దీపం పెట్టుకోవచ్చును" లాంటి వాక్యాలు మన వ్యవహారంలో ఉన్నాయి. అందం చిదిమి దీపం పెట్టుకోవడం మారిపోయి ఇక్కడ అహం చిదిమితే రాలడంగా పరిణమించింది. ఇంకొక చోట "తెలంగాణం ఇప్పుడు నామవాచకం కాదు / దశదిశలా వ్యాప్తి చెందిన సర్వనామం" అంటున్నాడు. క్రమంగా మొదలైన తెలంగాణవాదం ఎన్ని సర్వేలైనా చేయండి సర్వే సర్వత్రా పర్యాప్తం అవుతున్నది. అందుకే నామవాచకం సర్వనామంగా మారుతున్నదని చాలా సాలోచనగా అన్నాడు.

ఫైస్‌లా చేసి జనవ్యవహారంలో ఉన్న "పైసల చెట్టు" అన్న సమాసాన్ని "పైసమొలక"గా అన్నవరం కవిత్వం రాస్తాడు. ప్రజల్లో వున్న "తంతే రాళ్ళు పదారు పచ్చలయ్యే వయస్సు"ని కవిత్వంలోకి పరిగ్రహించడం అతనికి ప్రజల నుడికారం మీద ఉన్న ప్రేమకి నిదర్శనం. తెలంగాణ కవుల్లో మొదట్నుంచీ బలంగా వున్న దేశికవితా సంప్రదాయానికి కొనసాగింపు ధోరణి యిది.

అన్నవరం ప్రజల వ్యవహారంలో వున్న సామెతలు, శాస్త్రాలు, పొడుపుకథలు, పదాలు, పదబంధాల్ని చాలా సమర్థవంతంగా వాడుకుంటాడు తెలుగు సాహిత్యంలో మొదటితరంలో డాక్టర్ ఎన్. గోపి తరువాతి తరంలో జూకంటి జగన్నాథం, సిధారెడ్డిలు ఈ సంప్రదాయాన్ని పాటించారు. ఇప్పటితరం కవుల్లో అన్నవరంలాగా ఇంత గొప్పగా తెలంగాణ నుడికారం పట్టుకున్న కవులు దాదాపు లేరనవచ్చు ఉన్నా ఒకరిద్దరు.

అన్నవరం గొప్ప ద్రష్ట. కవికి సృష్టి ఎంత ముఖ్యమో... దృష్టీ అంతే ముఖ్యం. అది కొంచ్చెగ వుండాలె. ఒకచోట "మనిషి నిలువునా ఇచ్చుక పోయిండు" అంటాడు. విచిత్రమైన ఉక్తి యిది. మన్ను పాత్రగా తయారయ్యే ఆఖరు క్షణంలో కుమ్మరి చక్రమ్మీద ఇచ్చుకపోవడం ఎప్పుడో చూసి వుంటాడు ఈ కవి. ఈ "చూపు"ని మనిషికి అప్లై చేయగల్గిన నేర్పు గొప్పది. నిలువునా ఇచ్చుక పోయినంక ఏముంటది. ఏదీ మిగలదు.

గ్లోబలీకరణ పురుగు, ఆధిపత్యం సందుగ, సకల యంత్రాలకు రక్తనాళం, బహుళ హౌల జాతులు, పుస్తక వికసన, కొమురంభీముడు (భీం అనడం లేదు. పురాణ పాత్ర ద్వారా సూచిస్తేనే ఆ అవక్రపరాక్రమం స్ఫురిస్తుందన్న స్పృహతో ఉన్నాడు కవి). కమ్మనాంధ్రులు, పైసకైపు, అవసరం లేని వెంట్రుక,.. లాంటివి ఎన్నెన్నో అన్నవరం చాలా అల్కగా తన కవిత్వంలో ఉపయోగిస్తాడు.

చాలా సందర్భాల్లో అన్నవరం దేవేందర్ తన కవిత్వాన్ని పతాకస్థాయికి తీసుకుపోతాడు. ఉన్నట్టుండి కవిత్వం మధ్యలో మెరుపులు మెరిపిస్తాడు. మనకళ్ళను జిగేల్మనిపిస్తాడు. ఆ జిగినీ బిగినీ అట్లాగే చివరిదాకా నిర్వహిస్తాడు.

కొన్ని ఉదాహరణలు చూద్దాం : నదీ ఊల్లె నుంచి ఎల్లిన ఆ నల్లని రహదారి / ఊరి శిరస్సునే రెండుగా పలుగ చీల్చినట్లున్నది. బంగారాన్ని సాన పెట్టితేనే / అస్సలు సంగతి తెల్సినట్లు / కాళ్ళ కింద నీళ్ళు కదిలితేనే / మనిషి అటో ఇటో బయట పడుతడు. వర్గీకరణ వాహనం ఎక్కిస్తిమా / నదిలా మాట్లాడినవాల్లు / తోడేళ్ళుగా మారిపోతున్నారు. బహుళ జాతుల కంపెనీలకు ఒకే సూత్రం / మన జేబులున్న పైసలు / వాటికవే సునాయసంగా నడుచుకుంటూ / వాని గల్ల నింపుడూ అంటాడు.

అన్నవరం కవిత్వానికి బలం కేవలం వస్తువు వల్లే రాలేదు. అనల్ప శిల్పం వల్లా అబ్బింది. పైగా భాష చేతా వచ్చింది. ఇంకా చెప్పాలంటే కవిత్వాన్ని ఇంటెన్సిఫై చేసే పదాలవల్ల వచ్చింది. అన్నవరానికి తెలుసో, లేదో కాని ఆ పదాలేమిటో చూద్దాం : రగరగ మెరుపు, కర్రెకర్రె బొగ్గు పెల్లలు, భగ్గుభగ్గుమనే బొగ్గు, రాళ్ళకు రాళ్ళ వజ్రపు తునుకులు, పచ్చపచ్చని దంట, మయ్యమయ్య కంకుడు, మిట్టమిట్ట చూసుడు, సెజ్ పేరుతో నుజ్జు

నుజ్జు, సాలుసాలులో పోరాటం మొలకెత్తుతది, చేతి పనులు పురాగ నలిగె నలిగె, వాడవాడ కనిపించే కూరగాయలమ్మా రాగం, గోసగోస, పల్లెపల్లెల నుంచి తండతండలకెల్లి, బెదిరి బెదిరి చూసే, మొగులుమీద కత్తుల కణకణ, ఉడుకుడుకు కన్నీళ్ళు, సలసల నెత్తురు మరుగుతంది, 'సర్రసర నడుస్తున్న నదిని. ఇదీ వరుస. గోస అని ఒకసారి చెప్పడం కన్నా దాన్ని రెండవసారి రిపీట్ చేయడం ద్వారా అది మరింతగా బలపడుతుంది. ఇన్ని మెళుకువలతో రాయడం దేవేందర్ ప్రత్యేకత. ఇంకా కవిత్వం చెబుతూనే అమాంతం మధ్యమధ్యలో ప్రశ్నలు వేస్తాడు. ఖరాఖండిగా కవిత్వం చెప్పడం కూడా ఇతని లక్షణం. తటపటాయింపులూ, చెవులగోపెం మాటలూ, గోడమీది పిల్లి వాటాలూ నచ్చవు. తెలంగాణ గురించి "ఈ నేల స్వభావమే పోరాట గుణం / ఇక్కడి గాలిది ధిక్కారస్వరం" అంటాడు పుల్ల విరిచినట్లు.

అన్నవరానికి పల్లెలమీద, పల్లె ప్రజల మీద, వాళ్ళ భాషమీద, శ్రమజీవన సౌందర్యమ్మీద వశపడని మమకారం. మాటలకందని నెనరు. "అట్టడుగు మనిషి స్పందనలన్నీ / ఎప్పుడైనా ఎక్కడైనా కవిత్వమై పలకరిస్తాయి" అంటున్నాడు నిఖార్సుగా "నికాలస్"లో.

సమకాలీన సంక్షోభాలన్నింటినీ కవితామయం చేస్తాడు అన్నవరం. ఇరవై మూడేళ్ళుగా ఆరువందల పది జి.వో. అమలుకాని తీరు గురించి రాస్తాడు. రాజ్యహింసను ఖండిస్తూ "ముదిగొండ కన్నీరు" కారుస్తాడు. "ఎర్రసెజ్"లో అస్లీ ఎరుపుకీ, నక్లీ ఎరుపుకి తేడాను విశ్లేషిస్తాడు. ఆధిపత్యవాదులు వేస్తున్న బొక్కను కంకుకుంటూ మాతృద్రోహులైన వారిమీద అన్నవరానికి ఎక్కడలేని కోపం. ఇంటి దొంగల పట్ల బొండిగెల దాక క్రోధం.

అన్నవరం అప్పుడప్పుడు మాటలతో ఆటలు ఆడుకుంటాడు. ఇడుపుల పాయని "ఇడుపులమాయ" అంటాడు. పైగా ఆ "మాయ" పదం "పాయ"కు బదులు అర్థవంతంగా ఒదిగిపోయింది. దేవేందర్‌లో చాలా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన ఉంది. ఎక్కడా నీళ్ళు నమలడాలూ, గుక్కిళ్ళు మింగడాలూ ఉండవు. తెగింపే ఉంటుంది. ఒక కవికి ఉండాల్సిన సంస్కారం ఉంటుంది. కవి ఎటువైపు ఉండాలో అన్న నిర్ణయం ఉంది. సున్నితమైన అన్ని మానవ సంవేదనలూ దేవేందర్ సొంతం. అన్ని సంస్పందనలూ ఈ కవీందర్ స్వంతం.

అతని మాటల్లోనే "ముత్యాల పలుకుల మురిపాల మాటల అచ్చట్ల మచ్చట్లన్నీ కైగట్టిన కైత".

**డాక్టర్ నలిమెల భాస్కర్**

**మే 19, 2008**
**కరీంనగర్**

# బొడ్డుమల్లెల వరుస


| | | |
|---|---|---|
| 1. | చాటింపు ........................ | 1 |
| 2. | గుల్ల .............................. | 4 |
| 3. | సడక్ .............................. | 7 |
| 4. | ఎ బి సి డి ........................ | 9 |
| 5. | తరాజు ............................ | 12 |
| 6. | పలారముల్లో.. ..................... | 15 |
| 7. | పాదయాత్ర ......................... | 16 |
| 8. | ఆమె ................................ | 17 |
| 9. | దుక్కం .............................. | 18 |
| 10. | కరెంటు దెబ్బ ...................... | 21 |
| 11. | నేల పాట ........................... | 23 |
| 12. | పైస మొలక ......................... | 28 |
| 13. | బొడ్డుమల్లె చెట్టు...................... | 30 |
| 14. | నడీడు ................................ | 32 |

15. పుస్తకం .............................. 34

16. ఇడుపుల మాయ .................... 36

17. బాగ్దాద్ పులి ......................... 39

18. డిపో .................................. 41

19. బర్కతి ................................ 43

20. శ్వాస ................................ 45

21. నికాలస్ ............................. 47

22. బాత ................................. 51

23. పనితనం ............................ 53

24. బొబ్బ ................................ 55

25. పొద్దు ................................ 58

26. గని .................................. 61

27. ముదిగొండ కన్నీరు ................ 63

28. మక్కజొన్న ......................... 66

29. గల్ఫ్‌గాయం ....................... 70

30. ఎర్రసెజ్ ............................. 75

31. పెద్దర్వాజ .......................... 78

32. లాలూచి ............................. 81

33. దస్కత్ ................................ 83

34. ఎడ్లంగడి ............................. 86

35. లడాయి .............................. 90

36. పాపికొండలు ........................ 94

37. జిట్టికండ్లు ............................ 98

# చాటింపు

ఎదురు తిరుగుడు
కరీంనగర్ పల్లెకు కొత్తకాదు గానీ
బహిష్కరించుడు కొత్త చరిత్ర
నల్ల పొద్దుపొడుపు

పటపట పండ్లు నూరిన
కారాలు మిరియాలకు ఇరాం లేదు



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1309**

* * *

**Read other books of Annavaram Devender @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Annavaram+Devender&id=109**